**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ అంశములపై నిర్ణయము కొరకు ది.12-01-2011న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

నగరపాలక సంస్థ కార్యాలయము
విజయవాడ, తేది.11-01-2011

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ

1/134- ది.23-12-2010 న జరిగిన తీర్మానములను ధృవపరచుట గురించి.

2/135- విజయవాడ నగరపాలక సంస్థచే నిర్వహించబడుచున్న మెటర్నిటి సెంటర్‌లు, అర్బన్‌హెల్త్ సెంటర్లు మరియు కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లలో పనిచేయుచున్న సిబ్బంది వేతనములు తక్కువగా ఉన్నందున వారియొక్క వేతనములు పెంపుదల చేయుటకు గాను స్థాయి సంఘము వారియందుంచబడిన ప్రతిపాదనపై ది. 23-12-2010 నెం. 97 తీర్మానముయందు సంబంధిత జి.ఓలతో సహ ఉంచవలసినదిగా తీర్మానించబడినది. పై సమావేశమునందు కలెక్టరు మరియు ప్రత్యేక అధికారి గారు పై అంశము నందు జాయింట్ కలెక్టరు గారితో చర్చించి పైప్రోజల్స్‌ను పైనలైజ్ చేయవలసిందిగా ఆదేశించినారు మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆసుపత్రిలలో పనిచేయుచున్న కాంట్రాక్టు సిబ్బంది కాంట్రాక్టు పీస్‌మీలుగా కాకుండా ఒకే పైలు యందు నిర్వహించవలసినదిగా కూడా ఆదేశించియున్నారు.

పై ఆదేశముల ప్రకారము ప్రదాన వైద్యాదికారి ది.4-1-2011 వ తేదిన జాయింటు కలెక్టరు గారికి నగరపాలక సంస్థ చే నిర్వహించబడుచున్న ఆసుపత్రిలు, అర్బన్‌హెల్త్ సెంటర్లు నిర్వహణ మరియు అంటువ్యాదులు / జ్వరాల తీవ్రత ప్రబలిన పంస్థితులలో నగరపాలక సంస్థచే చేపట్టబడుచున్న పలు అంశములపై సవివరమైన నివేదికను జాయింట్ కలెక్టరు గారికి వివరించటమైనది. అందుపై జాయింట్ కలెక్టరు గారు సదరు రిపోర్టు పై సంతృప్తిని వ్యక్తపరచుట జరిగినది.

పై స్థాయి సంఘము వారి తీర్మానము మరియు కలెక్టరు ప్రత్యేక అధికారి గారి ఆదేశముల ప్రకారము కాంట్రాక్టు సిబ్బంది పారితోషికము నిర్ణయించుటకు ప్రభుత్వము వారిచే జారిచేయబడిన ఉత్తర్వులు మరియు సర్క్యులర్‌ల వివరములు వాటి ప్రకారము పారితోషికము పెంచుటకు చేయబడిన ప్రతిపాదనలు ఈ దిగువ చూపటమైనది.

అర్బన్‌హెల్త్ సెంటర్లలో పనిచేయుచున్న సిబ్బంది పెంచుటకు ప్రతిపాదించబడిన మొత్తము వివరములు

| సిబ్బంది | ప్రస్తుత పారితోషికము | పెంచిన పారితోషికము | ప్రభుత్వ ఉత్తర్వులు |
|---|---|---|---|
| మెడికల్ ఆఫీసర్ -1 | 6,000 | 20,000 | జీ.ఒ.యం.ఎస్ 217 తేది.26-2-2001, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హెల్త్ మెడికల్ & ఫ్యామిలి వెల్‌ఫేర్ డిపార్టుమెంటు |
| ఎ.ఎన్.యం-2 | 3,000 | 4,500 | జీ.ఒ.యం.ఎస్ 94 తేది. 28-4-2010, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హెల్త్ మెడికల్ & ఫ్యామిలి వెల్‌ఫేర్ డిపార్టుమెంటు |
| సి.ఓ | 2,500 | 4,000 | |
| అసిస్టెంటు స్టాఫ్ -2 | 1,500 | 3,000 | |
| ల్యాబ్ టెక్నిషియన్ | -- | 5,500 | కమీషనరు, ఫ్యామిలి వెల్‌ఫేర్ డిపార్టుమెంటు డి.ఓ లెటర్ నెం.699/PO-NRHM/2008, తేది. 19-6-2009 |

పై అర్బన్‌హెల్త్ సెంటర్లలో పనిచేయుచున్న సిబ్బంది పారితోషికము పెంపుదల చేయు స్థాయి సంఘము తీర్మానము నెం. 6, ది.27-10-2010 లో ఆమోదించబడినది. అంతేకాకుండా మాతా శిశు సంరక్షణ కేంద్రములలో, ఆసుపత్రిలో పనిచేయుచున్న వైద్యులు మరియు పారామెడికల్ సిబ్బంది వేతనములు కూడా పై ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి మరియు కౌన్సిల్‌వారి తీర్మాణము ప్రకారము పెంపుదల చేయవలసి ఉన్నది.

| సిబ్బంది | ప్రస్తుత పారితోషికము | పెంచిన పారితోషికము | ప్రభుత్వ ఉత్తర్వులు |
|---|---|---|---|
| మెడికల్ ఆఫీసర్ | 10,000<br>20,000 | 20,000 | జీ.ఒ.యం.ఎస్ 217 తేది. 26-2-2001, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హెల్త్ మెడికల్ & ఫ్యామిలి వెల్ఫేర్ డిపార్టుమెంటు |
| ఉమన్ అసిస్టెంటు సర్జన్ -2 | 16,000 | | |
| డెన్టిస్టు | 4,500<br>7,000 | 7,000 | పనిచేయుచున్న ఇరువురు డెంటిస్టులు వేరువేరు పారితోషికముల చెల్లింపబడుచున్నందున ఇరువరి పారితోషికములు సమానము చేయటమైనద |
| స్టాఫ్ నర్సు | 3,500 | 6,700 | కమీషనరు, ఫ్యామిలి వెల్ఫేర్ డిపార్టుమెంటు డి.ఓ లెటర్ నెం.699 / PO-NRHM / 2008, తేది. 19-6-2009 |
| ల్యాబ్ అటెండెన్స్ | 2,000 | 3,900 | |
| థియేటర్ అసిస్టెంటు | 2,000 | 3,900 | |
| ఆయా | 2,000 | 3,900 | |
| హెల్త్ అసిస్టెంటు | 3,000 | 5,200 | |
| ల్యాబ్ టెక్నిషియన్ | 4,000 | 5,500 | |

పై విధముగా పెంపుదల చేయుటకు ప్రతిపాదించబడిన వేతనముల వలన సంవత్సరమునకు అగు అంచనా వ్యయము ఈ దిగువ చూపబడినది

| కాంట్రాక్టు సిబ్బంది వివరములు | సంఖ్య | సంవత్సరిక వ్యయము | |
|---|---|---|---|
| | | ప్రస్తుతము చెల్లించుచున్న వేతనము ప్రకారము | పెంపుదల చేయబడిన వేతనము ప్రకారము |
| మెడికల్ ఆఫీసర్ | 6 | 12,24,000 | 14,40,000 |
| డెన్టిస్టు | 2 | 1,38,000 | 1,68,000 |
| స్టాఫ్ నర్సు | 3 | 1,26,000 | 2,41,200 |
| ల్యాబ్ అటెండెన్స్ | 4 | 1,20,000 | 1,87,200 |
| థియేటర్ అసిస్టెంటు | 1 | 24,000 | 46,800 |
| ఆయా | 2 | 48,000 | 93,600 |
| హెల్త్ అసిస్టెంటు | 2 | 72,000 | 1,24,800 |
| ల్యాబ్ టెక్నిషియన్ | 1 | 48,000 | 66,000 |
| రాణిగారి తోట యందు కొత్తగా ప్రారంబించబడిన ఆసుపత్రిలకు కావలసిన సిబ్బంది (మెడికల్ ఆఫీసర్ -2, స్టాఫ్ నర్సు -1, ల్యాబ్ టెక్నిషియన్.-1, ఎ.యన్ ఎం-4, వాచ్‌మెన్-1, ఆయా-4, స్వీపరు – 3 ) | - | - | 12,50,400 |
| **మొత్తము** | | **18,00,000** | **36,18,000** |

పై ప్రతిపాదించిన విధముగా కాంట్రాక్టు సిబ్బంది వేతనములు పెంపుదల చేయుటకు మరియు పై సిబ్బంది క్రాంట్రాక్టును ది.1-1-2011 నుండి సంవత్సర కాలము వరకు పొడిగించుటకు స్థాయి సంఘము వారి అనుమతిని కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవటమైనది. పై అధనపు వ్యయము భరించుటకు 2010 -2011 బడ్జెట్ నందు ప్రొవిజన్ కలదు. (Rc.F1-160439/2010)

3/136- విజయవాడ నగరపాలక సంస్థలో యిళ్లు లేని బడుగు బలహీన వర్గాల వారికి యిళ్ల నిర్మాణము చేపట్టుటలో భాగముగా విజయవాడ మాచవరం ఏరియా దేవినగర్‌లో ఎన్.టి.ఎస్.నెం.1 నుండి 12, బ్లాకు నెం.4 నందు మరియు ఎన్.టి.ఎస్.నెం.1 నుండి 26, బ్లాకు నెం.5 నందు గల ఎ.126.43 భూమిని ఎక్వైరు చేయుటకు నిర్ణయించిన దరిమిలా సదరు భూమిని ఎక్వైరు చేయుటకు ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసరు అయిన సబ్-కలెక్టరు, విజయవాడ వారికి ప్రతిపాదనలు పంపడమైనది. మరియు జిల్లా కలెక్టరు వారిచే భూ సేకరణ నోటిఫికేషన్ తేది: 27-2-2010 న ప్రచురించబడినది.

అందుపై శ్రీ నర్రా సాంబశివరావు మరియు 39 మంది క్రింద తెలిపిన భూములలో నివసించు భూ యజమానులు తాము 100 చ.గ.ల నుండి 250 చ.గ.ల వరకు ఎంతో శ్రమించి నివాసము కొరకు స్థలములు కొనియున్నామనియు తమకు వేరే ఏ విధమైన యిళ్లు లేనందున మరియు తామందురూ SC, ST, BC తరగతులకు చెందినవారమైనందున తమ చిన్నచిన్న స్థలములను భూ సేకరణ నుండి మినహాయించవలసినదిగా కోరియున్నారు.

ఏ) రెవెన్యూ వార్డు నెం.16, బ్లాకు నెం.4,

| ఎన్.టి.ఎస్ నెం. | విస్తీర్ణము (ఎకరములలో) |
|---|---|
| 2 | 9-77 |
| 3 | 2-76 |
| 7 | 1-03 |
| 8 | 2-05 |
| 9 | 1-01 |
| 10 | 0-99 |
| 11 | 1-45 |
| 12 | 0-84 |
| | ఎ. 19-90 సెంట్లు |

బి) రెవెన్యూ వార్డు నెం.16, బ్లాకు నెం.5,

| ఎన్.టి.ఎస్ నెం. | విస్తీర్ణము (ఎకరములలో) |
|---|---|
| 19 | 1-06 |
| 20 | 1-00 |
| 21 | 1-10 |
| 23/P | 5-42 |
| 24 | 4-06 |
| 26 | 2-19 |
| | ఎ. 14-83 సెంట్లు |

సదరు మినహాయింపు కోరిన భూమిలో కొంతమేరకు నివాస గృహములు మరియు 100 నుండి 200 చ.గ. ల ఖాళీ ప్లాట్లు ఉన్నవి.

అందుచేత, పైన పేర్కొన్న విధముగా భూ యజమానులు కోరిన ప్రకారము ఎ.126.43 నుండి ఎ. 34.73 భూమిని ల్యాండు ఎక్విజిషన్ నుండి మినహాయింపు చేయు విషయములో తగు నిర్ణయము చేయుటకు గాను స్థాయి సంఘము వారి ముందించిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-3044/04)

4/137- విజయవాడ నరములోని ప్రజలకు మరియు చేపల విక్రయదారులకు సౌకర్యముగా ఉండుటకు దుర్గాపురం నందు రిటైల్ చేపల మార్కెట్టును నిర్మించుటకు నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంటు బోర్డు వారు రూ.87.90 లక్షలు మంజూరు చేసినారు.

సదరు దుర్గాపురం నందు చేపల మార్కెట్టు నిర్మాణమునకు అగు అంచనాలలో నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంటు బోర్డు వారు తమ సంస్థ ఆర్థిక సహాయము క్రింద మొత్తము అంచనా విలువ రూ.87.90 లక్షలలో 90% అనగా రూ.79.11 లక్షలు మంజూరు చేయుటకు సమ్మతించియున్నారు. ఇంకనూ అవసరమగు 10% అంచనా వ్యయము అనగా రూ.8.79 లక్షలు నిధులు విజయవాడ నగరపాలక సంస్థ భరించవలసియున్నందున దుర్గాపురం నందు చేపల మార్కెటును నిర్మించుటకును మరియు విజయవాడ నగరపాలక సంస్థ వాటాగా వెచ్చించవలసిన 10% నిధులు అనగా రూ.8.79 లక్షలను మునిసిపల్ జనరల్ ఫండ్స్ నుండి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది . (Rc.E11-112376/2010)

5/138- విజయవాడ నగరపాలక సంస్థ వారి 5 జిమ్ సెంటర్లు మరియు 2 స్విమ్మింగ్ పూల్స్ నందు పనిచేయుచున్న జిమ్ మరియు స్విమ్మింగ్ కోచ్‌ల యొక్క కాంట్రాక్టు కాల పరిమితి ది.25-01-11, 04-02-11, మరియు 25-02-11తో ముగియుచున్నవి.

సదరు కోచ్‌లు పని చేయు ప్రదేశము, కాంట్రాక్టు ముగిసిన తేది వారి యొక్క వివరములను ఈ క్రింది విధముగా తెలియపరచడమైనది.

| క్రమ సంఖ్య | పేరు | పనిచేయు ప్రదేశము | కాంట్రాక్టు కాల పరిమితి ముగిసిన తేది | కాంట్రాక్టు కాల పరిమితి పొడిగించ వలసిన తేది | ప్రతి నెల చెల్లించు వేతనము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | ఐ.విజయ్ కుమార్ | సి.హెచ్.ఆర్.కె. ఇండోర్ స్టేడియం | 24-02-2011 | 26-02-2011 to 25-01-2012 | 5,000/- |
| 2 | యు.రూపేంద్ర బాబు | రెహమాన్ పార్కు | 24-02-2011 | 26-02-2011 to 25-01-2012 | 4,000/- |
| 3 | టి.జితేంద్ర కుమార్ | గాంధీ నగర్ | 24-02-2011 | 26-02-2011 to 25-01-2012 | 4,000/- |
| 4 | జి.యమ్.కుసుమ కుమారి | గురునానక్ కాలని | 24-02-2011 | 26-02-2011 to 25-01-2012 | 4,000/- |
| 5 | యస్.కె.వల్లి | గుణదల | 24-02-2011 | 26-02-2011 to 25-01-2012 | 4,000/- |
| 6 | యస్.కె.రఫి | కె.ఎల్.రావు నగర్ | 04-02-2011 | 06-02-2011 to 05-01-2012 | 5,000/- |
| 7 | పి.విజయ లక్ష్మి | గాంధీ నగర్ | 04-02-2011 | 06-02-2011 to 05-01-2012 | 5,000/- |
| 8 | యస్.కె.అప్సర్ | రాజ రాజేశ్వరి పేట | 25-01-2011 | 27-01-2011 to 26-12-2012 | 4,000/- |

కావున పైన తెలిపిన స్విమ్మింగ్ మరియు జిమ్ కోచ్‌లు నగరపాలక సంస్థ వారి స్టేడియం నందు స్విమ్మింగ్ పూల్స్ మరియు జిమ్‌నకు వచ్చుచున్న విద్యార్థులకు, పెద్దలకు మరియు యువకులకు శిక్షణ యిచ్చుటకుగాను వీరి యొక్క సేవలు చాలా అవసరమై వున్నందున వీరి యొక్క కాంట్రాక్టు కాల పరిమితి ముగియుచున్న తేది నుండి మరియొక 11 నెలల పాటు పొడిగించుటకు గాను మరియు వీరికి ప్రతి నెలా చెల్లించు పారితోషికములకు గాను అగు వ్యయము రూ.3,85,000/-లు మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారికి వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.డి.యస్.55316/2006)

6/139- నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వహించుచున్న 3 కమర్షియల్ పార్కులు అనగా రాజీవ్ గాంధీ పార్కు, కె.యల్. రావు పార్కు మరియు డా॥ బి.ఆర్. అంబేద్కర్ & రాఘవయ్య పార్కులలో హార్టికల్చర్ సెక్షన్‌లో పనిచేస్తున్న 7గురు గార్డెనర్‌లు ప్రస్తుతం కాపలాదారులుగా పనిచేయుచున్నారు. కాని పార్క్‌లోని ఖరీదైన ఫౌంటెన్‌లు, ఇంజనీరింగ్ పరికరాలు మరియు ఆటవస్తువులు మొదలగునవి ఉన్నందున ఈ గార్డెనర్స్ సరిగా భాద్యత నిర్వహించలేకున్నారు. గతంలో ఈ పనిని ప్రైవేట్ సెక్యూరిటీ వారు నిర్వహించేవారు. కనుక విలువైన పరికరాల దృష్ట్యా ప్రస్తుతం ఉన్న గార్డెనర్స్ స్థానంలో ప్రైవేట్ సెక్యూరిటీ వారిని 7 గురిని ఈ పనికి నియమించవలసినదిగా కమీషనరు గారు అనుమతి ఇచ్చియున్నారు.

అందుపై టెండర్లు పిలువగా 3 సంస్థల వారు పాల్గొనియున్నారు. అందు మెసర్స్ శ్రీ లక్ష్మి సెక్యూరిటీ సర్వీసెస్, విజయవాడ వారు అందరి కన్నా తక్కువ రేటు అనగా రూ.170/-లు చొప్పున (ఒక్కొక్కరికి - రోజుకు) కోట్ చేసియున్నారు.

కావున, పైన పేర్కొన్న 3 నెం. కమర్షియల్ పార్కులలో 7 నెం. సెక్యూరిటీ గార్డులను నియమించి ఒక్కొక్కరికి రోజుకు **రూ.170/-లు** చొప్పున ది.07-12-2010 నుండి ఒక సంవత్సర కాలము పాటు సప్లయ్ చేయుటకు అగు మొత్తము **రూ.4,42,680/-లు** ఆమోదించుటకు

మరియు సదరు కాంట్రాక్టును మెసర్స్ శ్రీ లక్ష్మి సెక్యూరిటీ సర్వీసెస్, విజయవాడ వారి ద్వారా అమలుపరచుటకు మరియు ఇతర ఆఫీసు వారి నిబంధనలకు లోబడి పని చేయుంచు నిమిత్తము స్థాయి సంఘము వారి అనుమతి కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.H1-22647/07)

7/140- చెప్పుల తయారీ సంఘము వారికి కాంప్లెక్సు నిర్మాణము నిమిత్తము ఖాళీ స్థలము కేటాయించవలసినదిగా శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు గారు కౌన్సిల్ వారిని కోరినారు. కౌన్సిల్ వారు సి.ఆర్. నెం.447, తేది: 4-8-2010న వాంబే కాలనీ ఎక్సెల్ ప్లాంటు నందు 20 సెంట్లు స్థలమును చెప్పుల తయారీ షాపుల నిర్మాణమునకు కేటాయించినారు.

సదరు కేటాయించిన స్థలమునందు 61 నెం. షాపులు నిర్మాణము కొరకు రూ.48.03 లక్షలతో అంచనాలు తయారు చేయుట జరిగినది. సదరు 61 నెం. చెప్పుల షాపులను నిర్మించుటకు రూ.48.03 లక్షలను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. సదరు మొత్తమును 2010-2011 సంవత్సరము బడ్జెట్ అంచనా యందు చూపడమైనది.
(Rc.E11-101296/2011)

8/141- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన దర్శిపేట షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.9 యొక్క లీజుకాలము ది.31-12-2010తో ముగియుచున్నందున సదరు షాపు యొక్క లీజు కాలము మరియొక మూడు సంవత్సరములపాటు ఈ క్రింద చూపబడిన విధముగా ప్రస్తుతము చెల్లించున్న అద్దె పై 33 1/3% పెంచుతూ, మరియొక మూడు సంవత్సరముల కాలము లీజును పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

| షాపు నెం. | లీజుదారుని పేరు | లీజు కాలము | ప్రస్తుతము చెల్లించున్న అద్దె రూ. | 33 1/3% పెంచబడిన అద్దె రూ. | మొత్తం చెల్లించవలసిన అద్దె రూ. |
|---|---|---|---|---|---|
| 9 | వి.శ్రీరామ మూర్తి | 01-01-2011 నుండి 31-12-2013 వరకు | 423/- | 141/- | 564/- |

(ఆర్.సి.ఎన్3-14768/2000).

9/142- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన A.I.R. కాలని షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.3 యొక్క లీజుకాలము ది.31-12-2010తో ముగిసియున్నందున సదరు షాపు యొక్క లీజు కాలము మరియొక మూడు సంవత్సరముల పాటు ఈ క్రింద చూపబడిన విధముగా ప్రస్తుతము చెల్లించున్న అద్దె పై 33 1/3% పెంచుతూ, మరియొక మూడు సంవత్సరముల కాలము లీజును పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

| షాపు నెం. | లీజుదారుని పేరు | లీజు కాలము | ప్రస్తుతము చెల్లించున్న అద్దె రూ. | 33 1/3% పెంచబడిన అద్దె రూ. | మొత్తం చెల్లించవలసిన అద్దె రూ. |
|---|---|---|---|---|---|
| 3 | ఎ.ఝాన్సీ లక్ష్మి | 01-01-2011 నుండి 31-12-2013 వరకు | 700/- | 233/- | 933/- |

(ఆర్.సి.ఎన్3-10511 / 97).

10/143- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఈ దిగువ పే & యుజ్ టాయిలెట్స్ నిర్వహాణ టెండరు కాల పరిమితి ముగిసినందున టెండర్లు పిలవట్మమైనది.

1. కోర్టు కాంప్లెక్స్‌కు ఎదురుగా గల టాయిలెట్స్ కాంప్లెక్స్‌కు మొత్తము 7 టెండర్లు వచ్చినవనియు అందులో అత్యధిక మొత్తము రూ.3,55,501/- ఆఫరు చేసిన టెండరు దారు సదరు మొత్తము చెల్లించ లేనని తెలియజేసినందున 2వ మరియు 3వ అత్యధిక మొత్తము ఆఫరు చేసిన టెండరుదారులను సంప్రదింపులకు పిలువగా శ్రీ దుర్గాదేవి స్వయం సహాయక పోదుపు సంఘం వారు అత్యధిక మొత్తము రూ.3,11,000/- ఆఫరు చేసియున్నారు.
2. మరియు యనమలకుదురు ఫుడ్ బ్రిడ్జి వంతెన వద్దగల టాయిలెట్స్ నిర్యహాణకు టెండర్లు పిలువగా వచ్చిన 4 టెండర్లలలో అత్యధిక మొత్తము ఆఫరు చేసిన కన్యాకుమారి ఎరుకుల స్కేవెంజర్స్ వర్కుర్సు వెల్ఫేర్ సొసైటి వారు రూ. 25,101/- ఆఫరు చేసినారు.

కావున పై అత్యధిక మొత్తము ఆఫరు చేసిన స్వయం సహాయక పోదుపు సంఘం టెండర్లలను అమోదించవలసినదిగా స్థాయి సంఘము వారిని కోరుతూ ఆఫీసు సూచన చదవడమైనది. (అర్.సి. ఎఫ్13 -142386/2010)

11/144- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసులు మరియు రోడ్ల నిర్వహణ కొరకు ఈ క్రింది తెలిపిన విధముగా కాంట్రాక్టు వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | రోజులు | కాంట్రాక్టు లేబరు | రేటు ప్రస్తుత SSR ప్రకారము | మొత్తము |
|---|---|---|---|---|---|---|
| 1 | సర్కిల్-1 | వాటర్ సప్లయి (స్కిల్డ్) | 90 | 3 | 361.20 | 97524.00 |
| 2 | | వాటర్ సప్లయి (సెమీ స్కిల్డ్) | 90 | 25 | 331.80 | 746550.00 |
| 3 | | వాటర్ సప్లయి, యు.జి.డి. (అన్ స్కిల్డ్) | 90 | 149 | 274.40 | 3679704.00 |
| | | మొత్తము | | 177 | | 4523778.00 |
| | | | | | Say | 4524000.00 |

90 రోజులకు కావలసిన మొత్తము రూ.45,24,000.00

సర్కిల్-1 పరిధిలో నీటి సరఫరా భూగర్భ మురుగునీటి పారుదల మరియు రోడ్లు నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనముల కొరకు 01-01-2011 నుండి 90 రోజులకు షుమారు రూ.45.24 లక్షలు వ్యయము అగును. సదరు కాంట్రాక్టు వర్కర్లకు లేబరు డిపార్టుమెంటు వారి నిబంధనల ప్రకారము ESI మరియు EPF సౌకర్యములు కల్పించుచూ సర్కిల్ 1 పరిధిలో నీటి సరఫరా, భూ గర్భ మురుగునీటి పారుదల మరియు రోడ్ల నిర్వహణ మొదలగు సర్వీసులు నిర్వహణా వ్యయము రూ.45.24 లక్షలు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.E6-162148/2010).

12/145- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన సి.వి.ఆర్ కాంప్లెక్సులోని హాస్పటల్ బ్లాకును శ్రీ పి.వి రమణ మూర్తి గారికి హాస్పటల్ నిర్వహించుకొనుటకుగాను స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.254, తేది.25-10-2007 నందు మూడు సంవత్సరముల కాలమునకు అనగా ది.20-11-2007 నుండి 19-11-2010 వరకు నెలకు రూ.2,49,267/-ల అద్దె పై కేటాయించుట జరిగినది. సదరు లీజుకాల పరిమితి ది.19-11-2010తో పూర్తి అయినందున లీజు కాలమును జి.ఓ.యం.యస్ నెం.389, తేది.24-09-2004 ప్రకారము మరియొక మూడు సంవత్సరముల వరకు ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3% నకు పైబడి అద్దెను పెంచుతూ లీజు కాలము పొడిగించవలసి ఉన్నది. లీజుదారుడు ప్రస్తుతము వరకు అద్దె బకాయి లేకుండా చెల్లించియున్నారు.

| షాపు నెం. | లీజుదారుని పేరు | లీజుకాలము పూర్తి అగు తేది | లీజుకాలము పెంపుదల | ప్రస్తుతము చెల్లించుచున్న అద్దె రూ. | ది.20-11-10 నుండి చెల్లించవలసిన అద్దె రూ. |
|---|---|---|---|---|---|
| సి.వి.ఆర్.కాంప్లెక్సు హాస్పిటల్ బ్లాకు | డా. పి.వి. రమణ మూర్తి | 19-11-2010 | 20-11-10 to 19-11-2013 | 2,49,267/- | 2,74,194/- |

పై తెలిపిన విధముగా శ్రీ పి.వి.రమణ మూర్తి గారికి సి.వి.ఆర్ హైస్కూల్ ఆవరణలో గల హాస్పిటల్ బ్లాకును మరియొక మూడు సంవత్సరముల కాలమునకు లీజు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను రూ.2,74,194/-గా పెంచుటకు స్థాయి సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N2-6460/2001)

13/146- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వివిధ కాంప్లెక్సులు / మార్కెట్లు నందలి ఈ దిగువ తెలిపిన షాపులకు లీజు కాలపరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా ముగిసినందున సదరు షాపుల లీజు కాల పరిమితి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.యం.యస్.నెం.389, తేది.24-9-2004 ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది. మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు చేయవలసి వున్నది. సదరు షాపుల వివరములు ఈ దిగువ చూపబడినవి.

**Gandhiji Mini Cloth Market:-**

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhanced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 10 | Sk.Babu Jani | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 2 | 11 | Sk.Mastan Vali | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 3 | 17 | H.Rama Chandra Rao | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 4 | 18 | Y.Bhopal | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 5 | 19 | Y.Tataji | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 6 | 2 | Sh.Mahaboob Basha | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 7 | 22 | Sk.Khaja | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 8 | 23 | V.Kanaka Rao | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan - ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 9 | 24 | T.Syam Sundara Rao | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 10 | 25 | N.Vasudev | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 11 | 26 | B.Giridhar Lal | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 12 | 27 | Sk.Madeena | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 13 | 28 | Sk.Mastan | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 14 | 3 | Sk.Sharif | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 15 | 30 | Hema Das | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 16 | 32 | Saragada Babu | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 17 | 33 | Yakob Hussain | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 18 | 34 | Md.Babi | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 19 | 37 | Shaik Hussain | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 20 | 4 | G.Sree Anjaneyulu | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |
| 21 | 8 | Abdul Rahim | 30-11-2010 | 1159 | 386 | 1545 | 155 | 1-12-2010 to 30-11-2013 |

**K.B.N.Complex:**

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan - ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 29 | Mathuri Vamsi Krishna | 7-1-2011 | 6571 | 2190 | 8761 | 876 | 8-1-2011 to 7-1-2014 |

**<u>Ramgopal Satram Stalls:-</u>**

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan - ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 10R | D.Vital Kumar | 31-1-2011 | 1461 | 487 | 1948 | 195 | 1-2-2011 to 31-1-2014 |
| 2 | 4R | Kothapati Laxmaiah | 31-1-2011 | 1461 | 487 | 1948 | 195 | 1-2-2011 to 31-1-2014 |
| 3 | 7R | P.M.Amit Kumar | 31-1-2011 | 1461 | 487 | 1948 | 195 | 1-2-2011 to 31-1-2014 |
| 4 | 7 | K.Dalaiah | 31-1-2011 | 1119 | 373 | 1492 | 149 | 1-2-2011 to 31-1-2014 |
| 5 | 6R | Nakkoti Ramulu | 31-1-2011 | 1461 | 487 | 1948 | 195 | 1-2-2011 to 31-1-2014 |
| 6 | 11R | P.V.Ramana | 31-1-2011 | 1461 | 487 | 1948 | 195 | 1-2-2011 to 31-1-2014 |

**New K.G.Market 1st Floor:-**

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhanced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | FF11 | Munnangi Naga Malleswari W/o.M.B.Reddy | 31-12-2010 | 840 | 280 | 1120 | 112 | 1-1-2011 to 31-12-2013 |
| 2 | FF15 | T.Raja Sekhar S/o.Venkateswara Rao | 31-12-2010 | 864 | 288 | 1152 | 115 | 1-1-2011 to 31-12-2013 |
| 3 | FF17 | Katta Malleswara Rao | 31-12-2010 | 446 | 149 | 595 | 60 | 1-1-2011 to 31-12-2013 |
| 4 | FF 181 | Sri Majeti Satyanarayana | 31-12-2010 | 213 | 71 | 284 | 28 | 1-1-2011 to 31-12-2013 |
| 5 | FF 182 | Jetti Sumathi | 31-12-2010 | 245 | 82 | 327 | 33 | 1-1-2011 to 31-12-2013 |
| 6 | FF19 | K.N.V.Durga Prasad S/o.Srimannarayana | 31-12-2010 | 980 | 327 | 1307 | 131 | 1-1-2011 to 31-12-2013 |
| 7 | FF34 | Ibbili Srinivasa Rao S/o.Sundaram | 31-12-2010 | 230 | 77 | 307 | 31 | 1-1-2011 to 31-12-2013 |
| 8 | FF99 | Dasari Ramanarao | 31-12-2010 | 243 | 81 | 324 | 32 | 1-1-2011 to 31-12-2013 |

కావున పైన ఉదహరించిన షాపుల లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(N1-116522/2009)

14/147- శ్రీ పేర్ల వెంకట లక్ష్మి నరసింహప్రసాద్ వారి యొక్క దరఖాస్తు తేది:31-12-2010 నందు వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సు షాపు నెం.249 నందు తాను మరియు శ్రీ రామ్ వెంకట కృష్ణ మూర్తి గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ రామ్ వెంకట కృష్ణ మూర్తి గారు కొన్ని వ్యాపారము నిర్వహించుకొనుటకు ఇబ్బందికరముగా వుండుట వలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ పేర్ల వెంకట లక్ష్మి నరసింహప్రసాద్ గారు వారి యొక్క దరఖాస్తు తేది.31-12-2010 నందు సదరు షాపు నెం. 249 ను శ్రీ పేర్ల వెంకట లక్ష్మి నరసింహప్రసాద్ గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001 ననుసరించి శ్రీ పేర్ల వెంకట లక్ష్మి నరసింహప్రసాద్ గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.1,423/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.34,152/-లు డి.డి.నెంబరు.467286, S.B.I., తేది:30-12-2010 ద్వారా చెల్లించినారు 2. పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రమును యిచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీ పేర్ల వెంకట లక్ష్మి నరసింహప్రసాద్ గారు షాపు పేరు మార్పు నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 1-4-2008 నుండి 31-3-2011 వరకు నెలసరి అద్దె రూ.1,423/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 1/2011 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ పేర్ల వెంకట లక్ష్మి నరసింహప్రసాద్ గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.249 ప్రస్తుత లీజుదారైన శ్రీ రామ్ వెంకట కృష్ణమూర్తి గారి పేరు తొలగించి శ్రీ పేర్ల వెంకట లక్ష్మి నరసింహప్రసాద్ S/o.సత్యానారాయణ గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎన్5-167574/2010)

15/148- శ్రీ ఎ.ఎస్.ఎన్.వి.శివప్రసాద్ వారి యొక్క దరఖాస్తు తేది:11-11-2010 నందు వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సు షాపు నెం.6 నందు తాను మరియు శ్రీ సి.హెచ్.నరసింహారావు మరియు శ్రీమతి సి.హెచ్.ప్రమీల గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ సి.హెచ్.నరసింహారావు మరియు శ్రీమతి సి.హెచ్.ప్రమీల గార్లు వ్యాపారము నిర్వహించలేని స్థితిలో వుండుటవలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ సి.హెచ్.నరసింహారావు మరియు శ్రీమతి సి.హెచ్.ప్రమీల గారు వారి యొక్క దరఖాస్తు తేది.11-11-2010 నందు సదరు షాపు నెం.6 ను శ్రీ ఎ.ఎస్.ఎన్.వి.ప్రసాద్ గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001 ననుసరించి శ్రీ ఎ.ఎస్.ఎన్.వి.ప్రసాద్ గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.5,004/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.1,20,096/-లు డి.డి.నెంబరు.731380, తేది:26-10-2010 (బి.ఏ. నెంబరు.1716, తేది:16-11-2010). ద్వారా చెల్లించినారు. 2.పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రమును యిచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీ ఎ.ఎస్.ఎన్.వి.ప్రసాద్ గారు షాపు పేరు మార్పు నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 1-10-2008 నుండి 30-9-2011 వరకు వున్నది.(నెలసరి అద్దె రూ.6,672/-లను W.P.No.28750/2008 ప్రకారము లీజు పెంపుదల చేసిననూ, వారు సదరు పెంచిన అద్దెలను చెల్లించలేదు). ప్రస్తుత నెలసరి అద్దె రూ.5,004/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 12/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ ఎ.ఎస్.ఎన్.వి.ప్రసాద్ గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.6 ప్రస్తుత లీజుదారైన శ్రీ సి.హెచ్.నరసింహారావు మరియు శ్రీమతి సి.హెచ్.ప్రమీల గారి పేరు తొలగించి శ్రీ ఎ.ఎస్.ఎన్.వి.ప్రసాద్ S/o.తాతారావు గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎన్5-159661/2010)

16/149- శ్రీ ఎ.ఎస్.ఎన్.వి.శివప్రసాద్ వారి యొక్క దరఖాస్తు తేది:11-11-2010 నందు వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సు షాపు నెం.7 నందు తాను మరియు శ్రీ సి.హెచ్.నరసింహారావు మరియు శ్రీమతి సి.హెచ్.ప్రమీల గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ సి.హెచ్.నరసింహారావు మరియు శ్రీమతి సి.హెచ్.ప్రమీల గార్లు కొన్ని వ్యాపారము నిర్వహించలేని స్థితిలో వుండుటవలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ సి.హెచ్.నరసింహారావు మరియు శ్రీమతి సి.హెచ్.ప్రమీల గారు వారి యొక్క దరఖాస్తు తేది.11-11-2010 నందు సదరు షాపు నెం.7 ను శ్రీ ఎ.ఎస్.ఎన్.వి.ప్రసాద్ గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001 ననుసరించి శ్రీ ఎ.ఎస్.ఎన్.వి.ప్రసాద్ గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.5,004/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.1,20,096/-లు డి.డి.నెంబరు.731381, తేది:26-10-2010 (బి.ఏ.నెంబరు.1717, తేది:16-11-2010). ద్వారా చెల్లించినారు. 2.పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రమును యిచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీ ఎ.ఎస్.ఎన్.వి.ప్రసాద్ గారు షాపు పేరు మార్పు నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 1-10-2008 నుండి 30-9-2011 వరకు వున్నది.(నెలసరి అద్దె రూ.6,672/-లను W.P.No.28750/2008 ప్రకారము లీజు పెంపుదల చేసిననూ, వారు సదరు పెంచిన అద్దెలను చెల్లించలేదు). ప్రస్తుతము నెలసరి అద్దె రూ.5,004/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 12/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ ఎ.ఎస్.ఎన్.వి.ప్రసాద్ గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.7 ప్రస్తుత లీజుదారైన శ్రీ సి.హెచ్.నరసింహారావు మరియు శ్రీమతి సి.హెచ్.ప్రమీల గారి పేరు తొలగించి శ్రీ ఎ.ఎస్.ఎన్.వి.ప్రసాద్ S/o.తాతారావు గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎన్5-159663/2010)

17/150- శ్రీమతి త్రిపురమల్లు సామ్రాజ్యం వారి యొక్క దరఖాస్తు తేది:27-11-2010 నందు వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సు షాపు నెం. 256 నందు తాను మరియు శ్రీ ఓలేటి సుబ్బారావు గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ ఓలేటి సుబ్బారావు గారు కొన్ని అనారోగ్య కారణముల వలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ ఓలేటి సుబ్బారావు గారు వారి యొక్క దరఖాస్తు తేది.27-11-2010 నందు సదరు షాపు నెం. 256 ను శ్రీమతి త్రిపురమల్లు సామ్రాజ్యం గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001 ననుసరించి శ్రీమతి త్రిపురమల్లు సామ్రాజ్యం గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.2,900/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.69,600/-లు డి.డి.నెంబరు.175383, తేది:25-11-2010 (బి.ఏ.నెంబరు.1881, తేది:15-12-2010) ద్వారా చెల్లించినారు. 2. పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రమును యిచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీమతి త్రిపురమల్లు సామ్రాజ్యం గారు షాపు పేరు మార్పు నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 1-4-2008 నుండి 31-3-2011 వరకు నెలసరి అద్దె రూ.2,900/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 12/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ ఓలేటి సుబ్బారావు గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం. 256 ప్రస్తుత లీజుదారైన శ్రీ ఓలేటి సుబ్బారావు గారి పేరు తొలగించి శ్రీమతి త్రిపురమల్లు సామ్రాజ్యం W/o.నరసింహారావు గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్5-163134/2010)

18/151- శ్రీమతి కల్లం ప్రభావతి వారి యొక్క దరఖాస్తు తేది:03-12-2010 నందు హోల్ సేల్ ఫ్లవర్ మార్కెట్ లోని షాపు నెం.72 నందు తాను మరియు శ్రీ కల్లం శంకర రెడ్డి గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ కె.శంకర రెడ్డి గారు అనారోగ్యం కారణముల వలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ కె.శంకర రెడ్డి గారు వారి యొక్క దరఖాస్తు తేది.03-12-2010 నందు సదరు షాపు నెం.72 ను శ్రీమతి కల్లం ప్రభావతి గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-02-2001 ననుసరించి శ్రీమతి కల్లం ప్రభావతి వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.1,195/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.28,680 డి.డి.నెం.180752, తేది:16-11-2010 (బి.ఏ.నెం.1880 తేది:15-12-2010) ద్వారా చెల్లించినారు. 2.పార్టరర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రము ఇచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీమతి కల్లం ప్రభావతి గారు షాపు పేరు మార్పిడి నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 01-05-2010 నుండి 30-4-2013 వరకు నెలసరి అద్దె రూ.1,195/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 12/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీమతి కల్లం ప్రభావతి గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో హోల్ సేల్ ఫ్లవర్ మార్కెట్ లోని షాపు నెం. 72 ప్రస్తుత లీజుదారుడైన శ్రీ కల్లం శంకర్ రెడ్డి గారి పేరు తొలగించి శ్రీమతి కల్లం ప్రభావతి W/o. కల్లం శివరామి రెడ్డి గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.(ఆర్.సి.ఎన్1-163225/2010)

19/152- శ్రీమతి పోతరాజు విమల వారి యొక్క దరఖాస్తు తేది:4-12-2010 నందు న్యూ కె.జి.మార్కెట్‌లోని షాపు నెం.B133 నందు తాను మరియు శ్రీమతి పోతల అప్పల నరసమ్మ గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీమతి పి.అప్పల నరసమ్మ గారు వ్యాపారము నుండి ఆర్థిక పరిస్థితుల వలన వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీమతి పి.అప్పల నరసమ్మ వారి యొక్క దరఖాస్తు తేది. 4-12-2010 నందు సదరు షాపు నెం. B133ను శ్రీమతి పోతరాజు విమల గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001 ననుసరించి శ్రీమతి పోతరాజు విమల గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.1,777/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.42,648/-లు డి.డి. నెంబరు.825736,తేది:20-10-2010 ద్వారా చెల్లించినారు (బి.ఏ.నెంబరు.1833,తేది:3-12-2010). 2. పార్టనర్‌షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రమును యిచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీమతి పోతరాజు విమల గారు షాపు పేరు మార్పిడి నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 12-11-2008 నుండి 11-11-2011 వరకు నెలసరి అద్దె రూ.1,777/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 12/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీమతి పోతరాజు విమల గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో న్యూ కె.జి. మార్కెట్‌లోని షాపు నెం. B133 ప్రస్తుత లీజుదారైన శ్రీమతి పోతల అప్పల నరసమ్మ గారి పేరు తొలగించి శ్రీమతి పోతరాజు విమల W/o.సుధాకరరావు గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్1-164190/2010)

20/153- శ్రీ బొల్లి శ్రీనివాసరావు వారి యొక్క దరఖాస్తు తేది:15-11-2010 నందు న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ లోని షాపు నెం.FF41 నందు తాను మరియు శ్రీ కె.ప్రతాప్ రెడ్డి గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ కె.ప్రతాప్ రెడ్డి గారు అనారోగ్యం కారణముల వలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ బి.శ్రీనివాస రావు గారు వారి యొక్క దరఖాస్తు తేది.15-11-2010 నందు సదరు షాపు నెం. FF41ను శ్రీ బి.శ్రీనివాస రావు గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-02-2001 ననుసరించి శ్రీ బి.శ్రీనివాస రావు గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.917/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.22,008/- డి.డి. నెం.773849 తేది:13-11-2010న (బి.ఏ.నెం.1763, తేది:26-11-2010) ద్వారా చెల్లించినారు. 2.పార్టరర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రము ఇచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీ బి.శ్రీనివాస రావు గారు షాపు పేరు మార్పిడి నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 23-5-2009 నుండి 22-5-2012 వరకు నెలసరి అద్దె రూ.917/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 11/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ బి.శ్రీనివాస రావు గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ లోని షాపు నెం. FF41 ప్రస్తుత లీజుదారుడైన శ్రీ కె. ప్రతాప్ రెడ్డి గారి పేరు తొలగించి శ్రీ బి.శ్రీనివాస రావు S/o.రమణ గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్1-160275/2010)

21/154- శ్రీ పి.నరసింహారావు వారి యొక్క దరఖాస్తు తేది:29-11-2010 నందు హోల్ సేల్ ఫ్లవర్ మార్కెట్‌లోని షాపు నెం.19 నందు తాను మరియు శ్రీ కె.శివరామిరెడ్డి గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ కె.శివరామిరెడ్డి గారు అనారోగ్య కారణముల వలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ కె.శివరామిరెడ్డి గారు వారి యొక్క దరఖాస్తు తేది.29-11-2010 నందు సదరు షాపు నెం.19ను శ్రీ పి.నరసింహారావు గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-02-2001 ననుసరించి శ్రీ పి.నరసింహారావు గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.1,195/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.28,680/- డి.డి.నెం.234021 తేది:16-11-2010న (బి.ఏ.నెం.1836 తేది:13-12-2010) ద్వారా చెల్లించినారు. 2.పార్టరర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రము ఇచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీ పి.నరసింహారావు గారు షాపు పేరు మార్పిడి నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 1-5-2010 నుండి 30-4-2013 వరకు నెలసరి అద్దె రూ.1,195/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 12/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ పి.నరసింహారావు గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో హోల్ సేల్ ఫ్లవర్ మార్కెట్ లోని షాపు నెం.19 ప్రస్తుత లీజుదారుడైన శ్రీ కె.శివరామిరెడ్డి గారి పేరు తొలగించి శ్రీ పి.నరసింహారావు S/o.వెంకటరమణ గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.(ఆర్.సి.ఎన్1-162496/2010)

22/155- శ్రీమతి అబసాదేవి వారి యొక్క దరఖాస్తు తేది:29-12-2010 నందు కె.బి.ఎన్.షాపింగ్ కాంప్లెక్స్ షాపు నెం.24 నందు తాను మరియు శ్రీ మోటమాల్ జైన్ గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ మోటమాల్ జైన్ గారు అనారోగ్య కారణముల వలన వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ మోటమాల్ జైన్ వారి యొక్క దరఖాస్తు తేది.29-12-2010 నందు సదరు షాపు నెం.24ను శ్రీమతి అబసా దేవి గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001 ననుసరించి శ్రీమతి అబసా దేవి గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.3,285/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.40,000/- + 38,840/- = రూ.78,840/-లు డి.డి.నెంబరు.776357, & 776384, తేది:15-12-2010 ద్వారా చెల్లించినారు (బి.ఏ.నెంబరు.1936, 1937,తేది: -12-2010).2.పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రమును యిచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీమతి అబసా దేవి గారు షాపు పేరు మార్పిడి నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 28-4-2009 నుండి 27-4-2012 వరకు నెలసరి అద్దె రూ.3,285/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 12/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీమతి అబసా దేవి గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో కె.బి.ఎన్.కాంప్లెక్సు లోని షాపు నెం.24 ప్రస్తుత లీజుదారైన శ్రీ మోటమాల్ జైన్ గారి పేరు తొలగించి శ్రీమతి అబసా దేవి W/o.మూల్ సింగ్ గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.(ఆర్.సి.ఎన్5-166208/2010)

23/156- శ్రీ మాలీ ప్రకాష్ కుమార్ వారి యొక్క దరఖాస్తు తేది:9-11-2010 నందు యన్.టి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.8 నందు తాను మరియు శ్రీ వి.సాంబిరెడ్డి గారు కలసి జాయింటుగా వ్యాపారముచేయుచున్నామనియూ, కానీ శ్రీ వి.సాంబిరెడ్డి గారు కొన్ని ఆర్థిక ఇబ్బందుల వలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ వి.సాంబిరెడ్డి గారు వారి యొక్క దరఖాస్తు తేది.9-11-2010 నందు సదరు షాపు నెం.8ను శ్రీ మాలీ ప్రకాష్ కుమార్ గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001ననుసరించి శ్రీ మాలీ ప్రకాష్ కుమార్ గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.4,201/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.75,618/- + 25,206/- = 1,00,824/- లు డి.డి.నెం.622818 మరియు 622819 తేది:28-10-2010 (బి.ఏ.నెం.1878మరియు1879 తేది:15-12-2010). ద్వారా చెల్లించినారు 2.పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రమును యిచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీ మాలీ ప్రకాష్ కుమార్ గారు షాపు పేరు మార్పు నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 23-9-2008 నుండి 22-9-2011 వరకు నెలసరి అద్దె రూ.4,201/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 10/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ మాలీ ప్రకాష్ కుమార్ గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో యన్.టి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.8 ప్రస్తుత లీజుదారైన శ్రీ వి.సాంబిరెడ్డి గారి పేరు తొలగించి శ్రీ మాలీ ప్రకాష్ కుమార్ గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్2-159156/2010)

24/157- శ్రీమతి వి.యల్. సునందిని వారి యొక్క దరఖాస్తు తేది:25-02-2010 నందు రాజగోపాలచారి మార్కెట్ లోని షాపు నెం. C5 నందు తాను మరియు శ్రీ యం.కృష్ణా రావు గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ యం.కృష్ణా రావు గారు అనారోగ్యం కారణముల వలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ యం.కృష్ణా రావు గారు వారి యొక్క దరఖాస్తు తేది.25-02-2010 నందు సదరు షాపు నెం. C5 ను శ్రీమతి వి.యల్.సునందిని గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-02-2001 ననుసరించి శ్రీమతి వి.యల్.సునందిని గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.1,401/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.25,218 + 8,406/- = 33,624/- డి.డి.నెం.428786, 428789, 430147 & 430248 తేది:25-02-2010, 30-11-2010 & 21-12-2010 (బి.ఏ.నెం.3307 & 3308 తేది:06-03-2010) ద్వారా చెల్లించినారు. 2.పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రము ఇచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీమతి వి.యల్.సునందిని గారు షాపు పేరు మార్పిడి నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 01-4-2010 నుండి 31-3-2013 వరకు నెలసరి అద్దె రూ.1,401/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 12/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీమతి వి.యల్.సునందిని గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో రాజగోపాలచారి మార్కెట్ లోని షాపు నెం. C5 ప్రస్తుత లీజుదారుడైన శ్రీ యం.కృష్ణా రావు గారి పేరు తొలగించి శ్రీమతి వి.యల్.సునందిని W/o.వి.వి.దుర్గా ప్రసాద్ గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎన్2-109287/2010)

25/158- శ్రీ ఉరిమి వెంకట దుర్గాప్రసాద్ వారి యొక్క దరఖాస్తు తేది:25-02-2010 నందు రాజగోపాలచారి మార్కెట్ లోని షాపు నెం. C4 నందు తాను మరియు శ్రీ బి.దుర్గారావు గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ బి.దుర్గారావు గారు అనారోగ్యం కారణముల వలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ బి.దుర్గారావు గారు వారి యొక్క దరఖాస్తు తేది.25-02-2010 నందు సదరు షాపు నెం. C4 ను శ్రీ ఉరిమి వెంకట దుర్గాప్రసాద్ గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-02-2001 ననుసరించి శ్రీ ఉరిమి వెంకట దుర్గాప్రసాద్ వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.1,401/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.25,218 + 8,406/- = 33,624/- డి.డి.నెం.428787, 428788, 430146 & 430249 తేది:25-02-2010, 30-11-2010 & 21-12-2010 (బి.ఏ.నెం.3309 & 3310 తేది:06-03-2010) ద్వారా చెల్లించినారు. 2.పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రము ఇచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీ ఉరిమి వెంకట దుర్గాప్రసాద్ గారు షాపు పేరు మార్పిడి నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 01-4-2010 నుండి 31-3-2013 వరకు నెలసరి అద్దె రూ.1,401/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 12/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ ఉరిమి వెంకట

దుర్గాప్రసాద్ గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో రాజగోపాలచారి మార్కెట్ లోని షాపు నెం. C4 ప్రస్తుత లీజుదారుడైన శ్రీ బి.దుర్గారావు గారి పేరు తొలగించి శ్రీ ఉరిమి వెంకట దుర్గాప్రసాద్ S/o.వెంకటేశ్వర్లు గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.(ఆర్.సి.ఎన్2-109286/2010)

26/159- శ్రీ యం.ఓబుల్ రెడ్డి మరియు యం.వి.కృష్ణారెడ్డి గార్లు వారి యొక్క దరఖాస్తు తేది:4-12-2010 నందు యన్.టి.ఆర్. షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.44 నందు తాను మరియు శ్రీ పి.మన్మోహన్ కృష్ణ గారు కలసి జాయింటుగా వ్యాపారముచేయుచున్నామనియూ, కానీ శ్రీ పి.మన్మోహన్ కృష్ణ గారు వారి వ్యాపారాభివృద్ధి నిమిత్తం వేరే ప్రాంతమునకు వెళ్ళుచూ సదరు షాపును నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ పి.మన్మోహన్ కృష్ణ గారు వారి యొక్క దరఖాస్తు తేది.4-12-2010 నందు సదరు షాపు నెం.44ను శ్రీ యం.ఓబుల్ రెడ్డి మరియు యం.వి.కృష్ణారెడ్డి గార్ల పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001 ననుసరించి శ్రీ యం.ఓబుల్ రెడ్డి మరియు యం.వి. కృష్ణారెడ్డి గార్లు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.3,544/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.63,792/- + 21,264/- = 85,056/- లు డి.డి.నెం.005335 మరియు 005336 తేది:3-12-2010 (బి.ఏ.నెం.1882మరియు1883 తేది:15-12-2010). ద్వారా చెల్లించినారు 2.పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రమును యిచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీ యం.ఓబుల్ రెడ్డి మరియు యం.వి.కృష్ణారెడ్డి గార్లు షాపు పేరు మార్పు నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 7-2-2008 నుండి 6-2-2011 వరకు నెలసరి అద్దె రూ.3,544/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 12/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ యం.ఓబుల్ రెడ్డి మరియు యం.వి.కృష్ణారెడ్డి గార్లు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో యన్.టి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.44 ప్రస్తుత లీజుదారైన శ్రీ పి.మన్మోహన్ కృష్ణ గారి పేరు తొలగించి శ్రీ యం.ఓబుల్ రెడ్డి మరియు యం.వి.కృష్ణారెడ్డి గార్ల పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్2-163549/2010)

27/160- శ్రీ కె.వెంకటేశ్వరరావు గారు వారి యొక్క దరఖాస్తు తేది:23-10-2010 నందు యన్.టి.ఆర్. షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.LGF12 నందు తాను మరియు శ్రీ జి.చంద్రశేఖర్ గారు కలసి జాయింటుగా వ్యాపారముచేయుచున్నామనియూ, కానీ శ్రీ జి.చంద్రశేఖర్ గారు వారి ఆర్థిక కారణముల వలన సదరు షాపును నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ జి.చంద్రశేఖర్ గారు వారి యొక్క దరఖాస్తు తేది.23-10-2010 నందు సదరు షాపు నెం. LGF12ను శ్రీ కె.వెంకటేశ్వరరావు గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001ననుసరించి శ్రీ కె.వెంకటేశ్వరరావు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.5,601/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.1,00,818/- + 33,606/- = 1,34,424/- లు

డి.డి.నెం.077966 మరియు 077967 తేది:22-10-2010 (బి.ఏ.నెం.1576 మరియు1577 తేది:27-10-2010). ద్వారా చెల్లించినారు 2.పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రమును యిచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీ కె.వెంకటేశ్వరరావు గారు షాపు పేరు మార్పు నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 23-9-2008 నుండి 22-9-2011 వరకు నెలసరి అద్దె రూ.5,601/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 10/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ కె.వెంకటేశ్వరరావు గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో యన్.టి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం. LGF12 ప్రస్తుత లీజుదార్రైన శ్రీ జి.చంద్రశేఖర్ గారి పేరు తొలగించి శ్రీ కె.వెంకటేశ్వరరావు గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్2-156211/2010)

28/161- శ్రీమతి షేక్ మీరాబీ వారి యొక్క దరఖాస్తు నందు న్యూ కె.జి.మార్కెట్‌లోని ప్లాట్ ఫాం నెం.104 నందు తాను మరియు శ్రీ యం.గోపాలరావు గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ యం.గోపాలరావు గారు మరణించినందున వారి భార్య శ్రీమతి యం.శివపార్వతి మరియు కుమారుడు శ్రీ యం.కుమారస్వామి గార్లు సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీమతి యం.శివపార్వతి మరియు శ్రీ యం.కుమారస్వామి గార్లు వారి యొక్క దరఖాస్తు నందు తన భర్త మరణించినందున వ్యాపార భాగస్వామికి సదరు ప్లాట్ ఫాం నెం.104ను శ్రీమతి షేక్ మీరాబీ గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001 ననుసరించి శ్రీమతి యం.శివపార్వతి గారు తన భర్త పేరు నుండి తన పేరు మీద సదరు ప్లాట్ ఫారం పేరు మార్పు నిమిత్తం నెలసరి అద్దె రూ.200/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.4,800/-లు డి.డి.నెంబరు.234064, తేది:25-11-2010 ద్వారా చెల్లించినారు (బి.ఏ. నెంబరు.1931, తేది:24-12-2010). 2.పార్టనర్ షిప్ డీడ్ 3.ఫ్యామిలీ మెంబర్ల అంగీకార పత్రము యిచ్చియున్నారు. తదుపరి శ్రీమతి షేక్ మీరాబీ గారి పేరున పేరు మార్పు నిమిత్తము రూ.4,800/-లు నగరపాలక సంస్థ నిధులకు చలానా నెం.6051909, 6051910, తేది:18-10-2008 ద్వారా జమ చేసియున్నారు.

దరఖాస్తుదారు శ్రీమతి షేక్ మీరాబీ గారు షాపు పేరు మార్పిడి నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 1-1-2007 నుండి 31-12-2009(గవర్నమెంటు వారి స్టే ఉత్తర్వుల ప్రకారము లీజుకాలము పెంపుదల చేసియుండలేదు) వరకు నెలసరి అద్దె రూ.200/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. మరణించిన లీజుదారుని భార్య కూడా మ్యూటేషను ఫీజు నిమిత్తం రూ.4,800/-లు చెల్లించియున్నారు. సదరు షాపునకు 11/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీమతి షేక్ మీరాబీ గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో న్యూ కె.జి.మార్కెట్‌లోని ప్లాట్ ఫాం నెం.104 మరణించిన లీజుదార్రైన శ్రీ యం.గోపాలరావు గారి పేరు తొలగించి శ్రీమతి షేక్ మీరాబీ గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్1-148024/2008)

29/162- శ్రీ మహేష్ కుమార్ గుప్తా వారి యొక్క దరఖాస్తు తేది:29-12-2010 నందు న్యూ కె.జి.మార్కెట్‌లోని షాపు నెం.FF60 నందు తాను మరియు శ్రీ కె.సంజీవరెడ్డి గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ కె.సంజీవరెడ్డి గారు వ్యాపారము నుండి అనారోగ్య కారణముల వలన వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ కె.సంజీవరెడ్డి వారి యొక్క దరఖాస్తు తేది.29-12-2010 నందు సదరు షాపు నెం. FF60ను శ్రీ మహేష్ కుమార్ గుప్తా గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

